ప్రజల మాట ప్రగతి బాట

సికింద్రాబాద్ నియోజకవర్గం



అల్లా ఆశీస్సులు: బౌద్ధనగర్‌లో దర్గాను దర్శించుకున్న పద్మారావుగౌడ్



పద్మారావును గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



గెలుపు మనదే...

అడ్డగుట్ట: కారు గుర్తుకు ఓటేయాలని సూచిస్తున్న బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి రాజేష్ గౌడ్, పార్టీశ్రేణులు





గాంధీజీ.. మీరే మార్గదర్శకం: సంజయ్‌గాంధీనగర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పద్మారావు, చిత్రంలో డిప్యూటీ మేయర్

- హారతులు కావాలి..విజయానికి సోపానం



పద్మారావుకు హారతి ఇస్తున్న మహిళలు

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి

## బౌద్ధనగర్ ఎన్నికల ప్రచార యాత్రలో ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ/అడ్డగుట్ట, నవంబర్ 15: ప్రజలకు నిరంతరం తాము అందుబాటులో ఉన్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. వర్షాకాలంలో సైతం ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. అధికార యంత్రాంగాన్ని సైతం నిరంతరం అప్రమత్తంగా ఉంచామని పేర్కొన్నారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు మరొక్కసారి ఓటువేసి అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్ కంది శైలజతో కలిసి పద్మారావు విస్తృతంగా పర్యటించారు. జామై ఉస్మానియా, ఈశ్వరీబాయినగర్, ఎల్ నారాయణనగర్, అంబర్‌నగర్, బౌద్ధనగర్, సంజయ్‌గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావు పర్యటనకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ గతంలో తాము చేపట్టిన వివిధ శాశ్వత చర్యల వలన ప్రజలు భారీ వర్షాల వలన ఇబ్బంది పడే పరిస్థితులు తప్పాయన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను తీర్చేందుకు సీతాఫల్‌మండిలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో నిలిచిన తమకే ప్రజలకు ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, బీఆర్ఎస్ నాయకులు కంది నారాయణ, ఆంజనేయులుగౌడ్, సాయి, సంజీవ్ ముదిరాజ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మీకు పింఛన్..మాకు ఓటు



వృద్ధుడికి నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు

### కారు గుర్తును గుర్తుంచుకో..

కారు గుర్తుకు ఓటేసి పద్మారావు గౌడ్‌ను ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్(పెద్దన్న) బౌద్ధనగర్ డివిజన్‌లో పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు యాదగిరి, బీకే శ్రీనివాస్, ప్రకాష్, జగదీష్, లడ్డూ, వెంకటేశ్వరరావు, శంకర్, సాయి పాల్గొన్నారు.



బౌద్ధనగర్‌లో యువకుడితో కరచాలనం చేస్తున్న పద్మారావు

## లష్కర్ బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో పద్మారావు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 15: సికింద్రాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్‌లో పర్యటిస్తున్న పద్మారావు వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నాయకులు అశోక్ ముదిరాజ్, గడప శ్రీనివాస్, మైనార్టీ యువజన సంఘం నేత రహ్మాన్ పెద్ద సంఖ్యలో సహచరులతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ తమ విధానాల పట్ల ఆసక్తి చూపుతూ చాలా మంది బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధపడుతున్నారన్నారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకతీతంగా అమలవుతున్నాయని గుర్తు చేశారు.



బౌద్ధనగర్‌లో వృద్ధురాలిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని మాట్లాడుతున్న పద్మారావు



టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌ను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు



బౌద్ధనగర్‌లో పద్మారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు